





# మన మహతి న్యూస్

సత్యం... సమగ్రత... సమాజం కోసం...

నిజమైన వార్తలు | నిర్భీక విశ్లేషణ | ప్రజల గొంతుక








ఎడిటర్ :డాక్టర్. ప్రకాష్ జాదవ్ | శుక్రవారం సెప్టెంబర్ 11,2026 | సంపుటి : 01 సంచిక : 206 | పేజీలు 8 వెల-5/- MANAMAHATINEWS.COM


## 15వేల మంది పోలీసులు.. 500 సీసీటీవీలు.. బ్రిక్స్ సదస్సుకు భారీ భద్రత

బ్రిక్స్ సదస్సు కు దేశ రాజధాని ఢిల్లీ నగరం సిద్ధమైంది. ఈనెల 12, 13 తేదీల్లో ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపంలో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ప్రపంచ దేశాల అగ్రనేతలు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ అధికారులు, పోలీసులు అప్రమత్తమయ్యారు.



మిగతాది 2లో

# బ్రిక్స్ సదస్సు: సస్పెన్స్‌కు తెర.. భారత్‌కు జిన్‌పింగ్!

## బ్రిక్స్ సదస్సుకు జిన్‌పింగ్ రాక ఖరారు

- ఈ నెల 12, 13న ఢిల్లీలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు
- జిన్‌పింగ్ రాకపై కొనసాగిన సస్పెన్స్‌కు తెర
- చైనా ప్రభుత్వ మీడియా జిన్హువా అధికారిక ప్రకటన
- సదస్సు సందర్భంగా మోదీ--జిన్‌పింగ్ భేటీకి అవకాశం
- భారత్--చైనా ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిగే అవకాశం



మిగతాది 2లో

## ఆ వీడియోలను నమ్మి మోసపోవద్దు - ప్రియాంక కార్యాలయం హెచ్చరిక

- కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా పేరుతో సామాజిక మాధ్యమాల్లో నకిలీ వీడియోలు చక్కర్లు కొడుతున్నాయి.



మిగతాది 2లో

# బీఆర్ఎస్ కుట్రలను బలంగా తిప్పికొట్టాలి:

## సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్

- ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- సభను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ కుట్ర చేసిందని సీఎం ఆరోపణ
- పోలీసులు, ప్రజాప్రతినిధులను దూషించి సభకు ఆటంకం కలిగించారని విమర్శ
- స్పీకర్‌ను అభ్యంతరకరంగా దూషించారని రేవంత్ వ్యాఖ్య
- ఎమ్మెల్యేలు సభకు హాజరై చర్చల్లో పాల్గొనాలని సూచన

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేలకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం అధ్యక్షతన సీఎల్పీ భేటీ జరిగింది. ఈ సమావేశంలో సీఎం పలు సూచనలు చేశారు. "వెయ్యి రోజుల పాలనను ప్రజలకు వివరించాలని అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నాం. సభ జరగనివ్వకుండా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ కుట్ర చేసింది. ఆ పార్టీకి అధికారం పోయినా అహంకారం పోలేదు. పోలీసులు, ప్రజాప్రతినిధులను దూషించి సభను సజావుగా జరగకుండా చేశారు. మహిళా అధికారుల ముందు టీషర్టులు విప్పి ఇబ్బంది కలిగించారు. స్పీకర్‌ను అత్యంత అభ్యంతరకరంగా దూషించారు. ప్రతిపక్షం కుట్రలను బలంగా తిప్పికొట్టాలి. ప్రభుత్వంపై జరిగిన కుట్రను ప్రజల్లోకి తీసుకెళ్లిన వారిని అభినందిస్తున్నా. ఎమ్మెల్యేలు సభకు హాజరై చర్చల్లో పాల్గొనాలి" అని రేవంత్ దిశానిర్దేశం చేశారు. పేజి 2లో ▶



## చెరువుల్లో నిమజ్జనాలకు మేం వ్యతిరేకం కాదు: హైడ్రా కమిషనర్ రంగనాథ్



మిగతాది 2లో

## త్వరలో ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికలు: మంత్రి పొన్నం



మిగతాది 2లో

# ఆ రెండు పార్టీలు అలజడి సృష్టిస్తున్నాయి:

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



హైదరాబాద్: బయట భారాస.. సభ లోపల భాజపా గందరగోళం సృష్టిస్తున్నాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. రెండు పార్టీలు సభా సమయాన్ని వృథా చేస్తున్నాయని మండిపడ్డారు. "ప్రజా సమస్యలపై చర్చలు జరిపి పరిష్కారాలు కనుగొనాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే.. రెండు పార్టీలు కుయుక్తులు పన్ని సభలో అలజడి సృష్టిస్తున్నాయి. ఇప్పటికే 3 రోజులు వృథా.. ప్రజా సమస్యల కంటే ఫక్తు రాజకీయాలు చేసే యత్నం మాను కోవాలి. పేజి 2లో

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..

### 9 లక్షల ఎకరాల ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లకు అనుమతి



మిగతాది 2లో

- 9 లక్షల ఎకరాల ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లకు అవకాశం
- అక్రమాలపై 4 లక్షల ఎకరాల్లో విచారణ
- 28 లక్షల ఎకరాలు 22-ఏ నుంచి తొలగింపు
- భూముల తొలగింపుకు జీవో 444
- 22-ఏలో చేర్పులకు జీవో 445

# ఫైళ్లు పెండింగ్‌లో ఉంటే అభివృద్ధి, పాలన పెండింగ్‌లో ఉన్నట్టే:

- ఫైళ్లు పెండింగ్ = పాలన పెండింగ్
- కలెక్టర్లలో లీడర్‌షిప్ స్కిల్స్ పెంచాలి
- ప్రోయాక్టివ్ గవర్నెన్స్ అందించాలి
- జిల్లాల్లో 25 టాప్ ప్రాజెక్టులు చేపట్టాలి
- 2027 నాటికి భూ వివాదాలు లేని ఏపీ
- వృద్ధిని 15 శాతానికి పెంచే లక్ష్యం
- రివ్యూల నుంచి రిజల్ట్స్ వైపు మారాలి
- ఇగోలు పక్కనపెట్టి ప్రజాసేవ చేయాలి
- పోలవరం 2027 మార్చి నాటికి పూర్తి చేయాలి



అమరావతి: ఫైళ్లు పెండింగ్‌లో ఉంటే అభివృద్ధి, పాలన కూడా పెండింగ్‌లో ఉన్నట్టేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పాలనకు కొత్త దిశ.. అధికార యంత్రాంగంలో లీడర్‌షిప్ స్కిల్స్‌పై అమరావతిలో జరుగుతున్న 8వ కలెక్టర్ల సదస్సులో సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారు. అధికారులు, ఉద్యోగుల్లో నాయకత్వ పటిమ పెరిగితేనే ప్రజలకు పాలన మరింత వేగంగా, సమర్థంగా చేరుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో తొలిసారిగా లీడర్‌షిప్‌పై ప్రత్యేక సెషన్‌ను అజెండాలో చేర్చింది. పేజి 2లో ▶



మిగతాది 2లో

## ఏపీలో మద్యం రవాణా కేసు.. వాసుదేవరెడ్డి, రాజ్‌కెసిరెడ్డిలకు చుక్కెదురు

- మద్యం రవాణా కేసులో నిందితులకు చుక్కెదురు
- వాసుదేవరెడ్డి, రాజ్ కెసిరెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్లు కొట్టివేత
- ఇరువురు ఇప్పటికే ఈడీ కస్టడీలో ఉన్నట్లు వెల్లడి
- కొత్త ఎఫ్ఐఆర్‌పై నిందితుల తరఫు న్యాయవాదుల అభ్యంతరం
- రెగ్యులర్ బెయిల్ కోసం సంబంధిత కోర్టును ఆశ్రయించాలి

# గుడిసె నుంచి గవాక్షం వరకు

## డాక్టరేట్ సాధించిన గిరిజన మహిళ కునుసోత్ మంజుల విజయగాథ.







**హనుమకొండ జిల్లా సెప్టెంబర్ 10 న్యూస్**

కొన్ని విజయాలు శబ్దం చేయవు.
అవి మౌనంగా పుడతాయి...
ఇలాంటి జీవితాలు పాఠ్యపుస్తకాల్లో ఉండవు...
అవి కన్నీళ్లలో, కష్టాల్లో, నిశ్శబ్ద పోరాటాల్లో రాసుకున్న చరిత్రలు.
ఏళ్ల తరబడి భరించిన కష్టాల మధ్య నెమ్మదిగా ఎదుగుతాయి.
అలాంటి విజయమే కునుసోత్ మంజుల సాధించిన డాక్టరేట్.
తెలంగాణలోని ఒక చిన్న గిరిజన వాడలో ఆమె బాల్యం గడిచింది.
తండ్రి యాకుబ్ రోజువారీ కూలీ పనులు.
తల్లి బుజ్జి ఇంటి పనులతో పాటు కుటుంబాన్ని నిలబెట్టే ధైర్యం.
ఇల్లు చిన్నది, ఆదాయం తక్కువ, కానీ పిల్లల భవిష్యత్తుపై కలలు మాత్రం పెద్దవి.
పాఠశాలకు వెళ్లే రోజుల్లోనే మంజుల జీవితం ఆమె వయసుకు మించిన బాధ్యతలను ఇచ్చింది. చదువుకి వెళ్లే ముందు నీళ్లు మోసుకోవడం, ఇంటి పనులు పూర్తి చేయడం, తమ్ముళ్ల-చెల్లెళ్లను చూసుకోవడం ఇవన్నీ ఆమె రోజువారీ పనులే.
అయినా పుస్తకం తెరిచినప్పుడు ఆమె కళ్లలో ఒక వెలుగు కనిపించేది.
చాలాసార్లు డబ్బుల్లేక పుస్తకాలు కొనలేకపోయిన రోజులు ఉన్నాయి. అప్పుగా తెచ్చుకున్న పుస్తకాలు, పాత నోట్స్, చిరిగిన కాగితాలే ఆమె చదువుకు ఆధారం. అయినా చదువు మధ్యలో ఆపేయాలన్న ఆలోచన ఒక్కరోజూ ఆమె మనసులోకి రాలేదు.
కాలేజీ చదువుల దశలో సమస్యలు మరింత పెరిగాయి. "అమ్మాయికి ఇంత చదువు ఎందుకు?" అనే ప్రశ్నలు, ఆర్థిక ఒత్తిళ్లు, సమాజపు చూపులు అన్నింటినీ మౌనంగా భరించింది. కన్నీళ్లు చిందించిన రాత్రులు ఎన్నో... కానీ తెల్లవారితే మళ్లీ పుస్తకం చేతిలోకి వచ్చేది.
వివాహానంతరం ఆమె జీవితం మరో మలుపు తిరిగింది. కొత్త కుటుంబం, కొత్త బాధ్యతలు. చాలా మందికి ఇక్కడే కలలు ముగుస్తాయి. కానీ మంజుల విషయంలో ఇది కొత్త ఆరంభమైంది. భర్త భాస్కర్ ఆమె చదువుపై నమ్మకం పెట్టుకున్నారు.
"నీ చదువు ఆగకూడదు... నీ కలలు నువ్వే వదులుకోకూడదు" అన్న మాట ఆమెకు కవచంలా మారింది.
ఇంటి పనులు పూర్తయ్యాక, రాత్రి నిశ్శబ్దంలో, చిన్న దీపం వెలుగులో ఆమె చదువుకుంది. అలసటతో కళ్ళు మూసుకుపోయినా, గుండెల్లో ఉన్న లక్ష్యం ఆమెను మళ్లీ లేపేది.
చరిత్ర చదువుతూనే ఆమెను ఒక ప్రశ్న వెంటాడింది
తెలంగాణ సాయుధ పోరాటంలో గిరిజన మహిళల పాత్ర ఎందుకు కనుమరుగైంది?
ఎందుకు వారి త్యాగాలు పుస్తకాలలో లేవు?
ఈ ప్రశ్నే ఆమె జీవిత దిశను మార్చింది.
అదే ఆమెను పరిశోధన వైపు నడిపించింది.
డాక్టరేట్ కోసం ఆమె ఎంచుకున్న అంశం
"తెలంగాణ సాయుధ పోరాటం (1946--1951)లో గిరిజన మహిళల పాత్ర".
ఇది కేవలం ఒక అకడమిక్ అంశం కాదు...
తనలాంటి మహిళల ఆత్మకథ.
పరిశోధన కాలం ఆమెకు అతి కఠినమైన దశ. మారుమూల గ్రామాలు, వృద్ధుల జ్ఞాపకాలు, మరిచిపోయిన కథలు, పాత రికార్డులు అన్నింటిని సేకరించడం సవాలుగా మారింది. ప్రయాణ ఖర్చులు, వసతి సమస్యలు, ఆరోగ్య ఇబ్బందులు... అయినా వెనుకడుగు వేయలేదు.
ఈ ప్రయాణంలో ఆమెకు దిశానిర్దేశం చేసిన వ్యక్తి
ప్రొఫెసర్ అడపా సత్యనారాయణ (రిటైర్డ్).
ఆయన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం ఆమెకు బలంగా నిలిచాయి. "నీ పరిశోధన సమాజానికి అవసరం" అన్న ఆయన మాటలు ఆమెను ముందుకు నడిపించాయి.
ఎన్నో ఏళ్ల నిరంతర శ్రమ తర్వాత, చివరకు
ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్
లోని చరిత్ర విభాగం నుంచి
కుసునోత్ మంజుల డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పి.హెచ్ డి) డిగ్రీని సాధించారు. దేవురుప్పాల మండలం నుంచి గిరిజన మహిళల్లో డాక్టరేట్ సాధించిన మొదటి మహిళగా మంజుల నిలిచారు.
ఆ రోజు ఆమె తల్లిదండ్రుల కళ్లలో కనిపించిన ఆనందం మాటల్లో చెప్పలేనిది. బుజ్జి కళ్లలో కన్నీళ్లు ఆ కన్నీళ్లలో కష్టం, త్యాగం, గర్వం అన్నీ కలిసిపోయాయి. యాకుబ్ గర్వంగా చెప్పుకున్నాడు
"నా కూతురు డాక్టర్ అయ్యింది."
ఈ విజయం కేవలం ఒక వ్యక్తిగత సాధన కాదు.
ఇది ఒక సమాజానికి వచ్చిన గెలుపు.
గిరిజన మహిళలు చదువులో వెనుకబడలేదని చాటిన సాక్ష్యం.
ఈరోజు కుసునోత్ మంజుల పేరు ఒక ఆశగా మారింది.
చదువు ఆగిపోతుందేమోనని భయపడే ప్రతి గిరిజన బాలికకు ఆమె జీవితం ఒక సమాధానం.
"నా ప్రయాణం ముగింపు కాదు... ఇది మొదలు. నా పరిశోధన ద్వారా గిరిజన మహిళల చరిత్రకు న్యాయం చేయాలన్నదే నా లక్ష్యం" అని మంజుల అంటారు.
ఆమె నడిచిన దారి కష్టమైనది.
కానీ అదే దారి ఇప్పుడు వెలుగులు పూస్తోంది. పట్టుదల తో చదివితే సాధ్యం కానిది ఏది లేదు అని మంజుల తెలిపారు

## విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మంతన్ గోడ్ గ్రామంలో జరిగిన గ్రామ దేవత సంఘటనపై ఎస్సై రాజుకు వినతి పత్రం అందజేత

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**



మక్తల్ మండలం మంథన్ గోడ్ గ్రామంలో గ్రామ శివారులో ఉన్న పొలిమేర విగ్రహానికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం జరిగింది ఈ సంఘటనపై మక్తల్ ఎస్సై రాజుకు వినతి పత్రం అందజేత ఈ సంఘటనపై తమరు వెంటనే స్పందించి చెరువతో తీసుకొని విగ్రహం నిప్పంటించిన వ్యక్తులను గుర్తించి సమగ్ర దర్యాప్తు చేసి బాధ్యులపై చట్ట ప్రకారంగా కఠినంగా చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ కోరడం జరిగిన ఈ ఘటన సంబంధించిన వాస్తవాలను వెలికితీసి భవిష్యత్తులో ఇలాంటివి సంఘటనలు పునరావటం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు కే సత్యనారాయణ గౌడ్, బజరంగ్ దళ్ నారాయణపేట జిల్లా కో కన్వీనర్ భీమేష్, రాహుల్,అశోక్, మూర్తి,మహేష్, శంకర్,రాము, రాకేష్,భీమేష్, నరసింహ, ఇతరతులు పాల్గొన్నారు

## పెద్దతండాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**వరంగల్ జిల్లా సెప్టెంబర్ 10 న్యూస్**



సంగెం మండలం పెద్దతండా గ్రామ పంచాయతీలో సర్పంచ్, ఉపసర్పంచ్ గుగులోత్ వినోద్--రవీందర్ నాయక్ దంపతుల ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పారదర్శకంగా, సమర్థవంతంగా అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో అర్హులైన వారికి ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వ ప్రయోజనాలు చివరి అర్హుడి వరకు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదగిరి, కారోబార్లు బొమ్మర రవి, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి అమరావతి వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ 1.వ వార్షికోత్సవ బ్రోచర్ ప్రారంభించిన రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ.కుమార్!






**మన మహతి న్యూస్ : తిరువూరు సెప్టెంబర్.11**

అమరావతి వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ 1.వ వార్షికోత్సవ ఆహ్వాన ఇన్విటేష న్ ను తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి వారికి అందించిన ఐక్య ప్రెస్ క్లబ్ సభ్యులు అనంతరం 1.వ వార్షికోత్సవ బ్రోచర్ను ప్రారంభించిన తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ.కుమార్. తిరువూరు నియోజవర్గంలో ఉన్న మండలాల్లో జర్నలిస్టు మిత్రులు ఉన్నారే కానీ ప్రెస్ క్లబ్ మాత్రం లేదు ప్రెస్ క్లబ్ లేకుండానే ప్రెస్ క్లబ్ పేరుతో తిరువూరు పట్టణంలో కార్యాలయాలు పెట్టి అంగులు,ఆర్భాటాలు చేసి వసూళ్లు కార్యక్రమాలు చేపట్టిన నేపథ్యంలో ఒక జర్నలిస్టుల అసోసియేషన్ ప్రెస్ క్లబ్ ను స్థాపించి ఆ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ ద్వారా ఒక నియోజకవర్గంలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్ అంతట జర్నలిస్టు మిత్రులకు వారి కుటుంబాలకు ఆసరాగా నిలబడాలని ఉద్దేశ్యంతోనే అమరావతి వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ స్థాపించి దానిలో భాగంగా ఐక్య ప్రెస్ క్లబ్ ను స్థాపించటం జరిగిందని ఈ అసోసియేషన్ ఈనెల 27,వ తేదీ 1.వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా మొదటి ఆహ్వాన పత్రాన్ని రెవెన్యూ డివిజనల్ అధికారి వారికి ఇచ్చి వారి చేత బ్రోచర్ను ఆవిష్కరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ట్రెజరర్ పత్తిపాటి మల్లయ్య,జాయింట్ సెక్రెటరీ షేక్ రసూల్,పాల్గొన్నారు

## అడవి పంది ఢీకొని- ద్విచక్ర వాహనం బోల్తా- దంపతులకు స్వల్ప గాయాలు

### ఎమర్జెన్సీ రోగుల పాలిట సంజీవని లాగా మారిన అంబులెన్సులు ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్

**మన. మహతి. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**



మార్గ మధ్యలోనే రోడ్డు ప్రమాద బాధితులకు ప్రథమ చికిత్సలు-ఉదయ్ కుమార్.జిల్లాసూపర్వైజర్.గోల్డెన్ అవర్ లోపు రోడ్డు ప్రమాద క్షతగాత్రుని ఆసుపత్రికి తరలింపు

. నారాయణపేట జిల్లా నర్వ మండలంలోని యాంకీ గ్రామానికి చెందిన రాయచూరు పల్లెప్ప కూరగాయల వ్యాపారి తను ఎప్పటిలాగే ఉదయం 4 గంటల ప్రాంతంలో తన ద్విచక్ర వాహనంపై భార్యని వెంటబెట్టుకొని, యాంకి గ్రామం నుంచి నారాయణపేటకు చేరుకొని, కూరగాయలు అన్నీ కూడా కొన్ని, ఉదయం 5 : 30 నిమిషాల ప్రాంతంలో ఉట్కూరు సంతకు తిరుగు ప్రయాణంలో ద్విచక్ర వాహనంపై బయలుదేరారు మార్గమధ్యమంలో "తీపురస్పల్లి గ్రామ" సమీపన రోడ్డుపై వారి ద్విచక్ర వాహనంకి అడవి పంది పక్కనుంచి వచ్చి ఢీకొట్టింది, ఇద్దరు దంపతులు రోడ్డుపై పడిపోయారు స్థానికులు గమనించి, 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు, సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి కేవలం ఐదు నిమిషాల్లో చేరుకొని, రోడ్డు ప్రమాద క్షతగాత్రులను "పల్లెప్పకు తలకు మరియు ఎడమచేతి గాయాలు కావడం గమనించిన అంబులెన్స్ టెక్నీషియన్ రాజ్ కుమార్ ప్రథమ చికిత్స అనగా రక్తస్రావాన్ని ఆపడం, కృత్తిమ శ్వాసా అందించడం,వంటి పద్ధతులను ఉపయోగించి, ఈ ర్ సి పి డాక్టర్ శివ గారి సలహా సూచనలతో,దగ్గర్లో ఉన్న నారాయణపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు, అక్కడ వైద్యులు పరీక్షించి దంపతులిద్దరూ క్షేమమని మరియు సకాలంలో స్పందించిన 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి రాజకుమార్,పైలెట్: అనిల్ లను అభినందించారు

## టేకులపల్లి గ్రామం గేటు వద్ద ప్రభుత్వం విద్యార్థులకు ఆర్టిసి బస్సు సౌకర్యం కల్పించాలి. నరేందర్ సాగర్ అడ్వకేట్..



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్**

మండలంలోని టేకులపల్లి గేటు దగ్గర పదవ తరగతి, ఇంటర్మీడియట్,డిగ్రీ విద్యార్థిని, విద్యార్థులకు ఆర్టీసీ బస్సు ఆపని కారణంగా తరగతులకు హాజరు కాలేకపోతున్నామని విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు, ఈ ధర్నాకు నరేందర్ సాగర్ అడ్వకేట్, టేకులపల్లి గ్రామ సర్పంచ్ శ్రావణ్ కుమార్ మద్దతు పలుకుతూ రాస్తారోకో లో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులు టేకులపల్లి గేటు దగ్గర ఆపాలని అనేకసార్లు ఆర్టీసీ అధికారులకు విన్నవించిన పెడచెవిన పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్సులు ఆపని కారణంగా విద్యార్థులు సమయానికి తరగతులులకు హాజరు కాలేకపోతున్నారని దీని వల్ల విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ఆర్టీసీ అధికారులు స్పందించి టేకులపల్లి గేటు దగ్గర ఆర్టీసీ బస్సులు ఆపి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు టేకులపల్లి గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

## మక్తల్ లో వ్యభిచార కార్యకలాపాలపై పోలీసుల దాడి



**మన మహతి న్యూస్ ప్రతినిధి.**

మక్తల్ పట్టణంలోని నారాయణపేట రోడ్డులో మహీంద్రా షోరూమ్ సమీపంలోని ఎస్ వి ఎన్. లాడ్జ్‌లో వ్యభిచార కార్యకలాపాలు జరుగుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో టాస్క్ ఫోర్స్, మక్తల్ పోలీసులు దాడి నిర్వహించారు.
మక్తల్ ఎస్సై రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడిలో లాడ్జి నిర్వాహకుడు/యజమాని పి. భాస్కర్ రెడ్డి, అతని సహాయకులు వులిగప్ప, నవాజ్తో పాటు 03 మంది పురుష కస్టమర్లు, 07 మంది మహిళలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.
ఈ దాడిలో పోలీసులు కింది వస్తువులను స్వాధీనం చేసుకున్నారు:
- 10 మొబైల్ ఫోన్లు
- రూ.7,800 నగదు
- 02 మోటార్ సైకిళ్లు
- ఉపయోగించిన మరియు ఉపయోగించని కండోమ్ ప్యాకెట్లు

ఈ ఘటనపై మక్తల్ ఎస్సై రాజు కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. అదుపులోకి తీసుకున్న వారికి అవసరమైన కౌన్సెలింగ్ కూడా నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు.సమాజంలో అసాంఘిక కార్యకలాపాలకు, ముఖ్యంగా వ్యభిచారం, మాదకద్రవ్యాలు మరియు ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని అధికారులు తెలిపారు. ప్రజలు తమ ప్రాంతాల్లో అనుమానాస్పద లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాలు గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

# బిఆర్ఎస్ దళిత వ్యతిరేక పార్టీ తిప్పర్తి శ్రీధర్



శుద్ధీకరణ పేరుతో దళితులను అవమానించేలా వ్యవహరించిన బీఆర్ఎస్ నాయకులపై ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీ) చట్టం కింద కేసులు నమోదు చేసి,కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు తిప్పర్తి శ్రీధర్ డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా దళితులు చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా చోటుచేసుకున్న పరిణామాలపై ఈ రోజు మహబూబాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు తిప్పర్తి శ్రీధర్ మాట్లాడుతూ కేసీఆర్ ఎర్రవెల్లి ఫామ్‌హౌస్ వైపు దళితులు నిరసన కార్యక్రమంలో భాగంగా వెళ్లిన అనంతరం, వారు ప్రయాణించిన రహదారులపై బీఆర్ఎస్ నాయకులు పసుపు నీళ్లు చల్లి శుద్ధి చేయడం దళితులను అవమానించే చర్యగా భావిస్తున్నామని శ్రీధర్ పేర్కొన్నారు. ఈ ఘటన దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ఘటనకు సంబంధించిన బాధ్యులను గుర్తించి సమగ్ర విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా సమాజంలో దళితులపై వివక్ష, అవమానకరమైన చర్యలు కొనసాగడం బాధాకరమన్నారు. దళితులు వెళ్లిన రహదారులను పసుపు నీళ్లతో శుద్ధి చేయడం వంటి చర్యలు వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపించారు బీజేపీ,బిఆర్ఎస్ రెండు దళిత వ్యతిరేక పార్టీలు అని ఈ మధ్య జరిగిన సంఘటనలు చెబుతున్నాయి అని రాబోయే రోజుల్లో ఈ రెండు పార్టీలకు తగిన గుణపాఠం చెబుతామని అన్నారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదుపై పోలీసులు సమగ్రంగా విచారణ జరిపి, వాస్తవాలు నిర్ధారించిన అనంతరం ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీ) చట్టం కింద తగిన కేసులు నమోదు చేయాలని కోరారు దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఏ చర్యనూ సహించబోమని, వివక్షకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం నాయకులు కౌన్సలర్ సల్వాది దిలీప్,గడిపెల్లి వెంకన్న,మీసాల సురేష్,పడిశాల జాన్,షాకుల అజయ్,మంద పవన్ తేజ,పెద్దముల అంజి,రవి,మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాష మాధుర్యాన్ని తెలిపిన శ్రీ చైతన్య పాఠశాల




స్థానిక ముస్తఫానగర్ శ్రీ చైతన్య పాఠశాల నందు తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 9 కాళోజీ నారాయణరావు గారి పుట్టినరోజుని పురస్కరించుకొని తెలుగు భాష తెలంగాణ భాష దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనందదాయకం. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి గారు కాళోజి చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు పాఠశాల విద్యార్థులు కాళోజి వేషదారణతో మరియు సాంప్రదాయ వస్త్రాలతో అలరించారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి గారు మాట్లాడుతూ ప్రజా కవి కాళోజీ నారాయణరావు గారు నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కలమెత్తి బ్రతుకంతా తెలంగాణ ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడు మరియు వైతాళికుడు అని, తెలంగాణ ప్రజల యాసను మాండలికాన్ని తన కవిత్వంలో ఉపయోగించి ప్రజలకు చేరువయ్యారని, నా గొడవ అనే కవిత ద్వారా "అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంతృప్తి అన్యాయమంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి అన్యాయం ఎదిరించిన వాడే నాకు ఆరాధ్యుడని" కాళోజి గారు చెప్పిన మాటలను గుర్తు చేశారు. పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానికి దంటు ఆయన మాట్లాడిన మాటలను విద్యార్థులకు తెలియజేశారు. దేశభాషలందు తెలుగు లెస్స అని కృష్ణదేవరాయలన్నమాటని గుర్తు చేశారు. తెలుగు భాష తీయనిదని తేనెలొలుకు భాష అని ఉగ్గుపాల భాషని తెలియజేశారు.అదేవిదంగా పాఠశాల కోఆర్డినేటర్ కృష్ణారావు గారు మాట్లాడుతూ బడి పలుకుల భాష కాదు పలుకుబడుల భాష కావాలని ప్రజల వాడుక భాషనే ఉపయోగించాలని నారాయణరావు గారు తెలిపారని ఎన్ని భాషలు నేర్చుకున్న తెలుగు భాషను మరువద్దని మన యాసలోనే మన బతుకు ఉన్నది, మన భాషలోనే నీ బతుకు ఉన్నది అంటూ మాతృభాష ప్రాధాన్యతను ఎలిగెత్తి చాటారని విద్యార్థులందరూ తెలుగు భాషను మరువద్దని తెలియజేశారు. ఈ విషయాన్ని గురించి తెలుసుకున్న డైరెక్టర్ శ్రీవిద్య గారు చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ గారు, డి.జి.ఎం చేతన్ మాధుర్ గారు విద్యార్థులకు తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ జయబాబు గారు, ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతీ గారు, ప్రైమరీ ఇంచార్జ్ వినీత గారు, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ తన్వీర్ గారు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మ్యాజిక్ డ్రైన్, ఫామ్‌పాండ్ పనులను పరిశీలించిన డీఆర్‌డీవో



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 9:**

మండలంలోని పలు గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్‌డీవో) బుధవారం పరిశీలించారు. హేమచంద్రపురం గ్రామపంచాయతీలో చేపడుతున్న మ్యాజిక్ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతి, నాణ్యత, అమలు తీరుపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎదురుగడ్డ గ్రామపంచాయతీలో నిర్మిస్తున్న ఫామ్‌పాండ్ పనులను సందర్శించి, పనుల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించారు. పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వర్షపు నీటిని సంరక్షించడం, భూగర్భ జలాలను పెంపొందించడం, రైతులకు ప్రయోజనం చేకూర్చేలా ఫామ్‌పాండ్లు, మ్యాజిక్ డ్రైన్ల పనులను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు.పనుల అమలులో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు, క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి ఎంపీడీవో, సంబంధిత గ్రామాల సర్పంచులు, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ అధికారులు, ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణ మండల. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కృష్ణ ఎస్ ఐ కు ఫిర్యాదు

**దళితులను అవమాన పరిచిన బిఆర్ఎస్. నాయకుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నాము.**




**మన మహతి.న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా కృష్ణా మండలం.**

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యాలు చేసిన టిఆర్ఎస్.నాయకుల ధోరణిని వ్యతిరేకిస్తూ మొన్న ఎర్రవెల్లి ఫార్మ్ హౌస్ దగ్గర కాంగ్రెస్ నాయకులు , దళిత మిత్రులు డప్పు సప్పుడులతో నిరసన తెలిపిన స్థలాన్ని బి ఆర్ ఎస్ నాయకులు పసుపు నీళ్లతో శుద్ధీకరణ చేసిన ఘటనకు నిరసిస్తూ , ఈ చర్యపై బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని రోజు కృష్ణా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కృష్ణా పోలీస్ స్టేషన్ లోఎస్ ఐ కి ఫిర్యాదు ఇవ్వడం జరిగినది.కార్యక్రమంలో.మండల కాంగ్రెస్ అధ్యక్షులు విజప్ప గౌడ.యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్.ఎస్సీ సెల్ జిల్లా కమిటీ సభ్యులు పల్లా రాజేష్ నాయకులు పల్లె సురేష్ , అన్వర్ , మాజీ ఎంపీపీ లింగప్ప , మాజీ ఎంపీటీసీ నాగప్ప , డి రాకేష్ , సంతోష్ పాటిల్ , శంకర్ గౌడ , మహదేవ్ , గడుగు వెంకటేష్ , సిద్రామ్ , చెట్టి మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.తారేష్కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కృష్ణ మండలం.

## ఆదివాసీ కాంగ్రెస్ కమిటీ ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం



**మన మహతి న్యూస్ కొత్తగూడెం**

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో విద్యానగర్ కాలనీలోని పొంగులేటి శ్రీనివాసరెడ్డి శిబిర కార్యాలయంలో ఆదివాసీ కాంగ్రెస్ ముఖ్య ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ సమన్వయకర్తలు కూరాకుల మల్లిఖార్జున్, కావడి మోహన్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కూరాకుల మల్లిఖార్జున్ మాట్లాడుతూ జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ కమిటీలో సభ్యత్వం కోసం ఆశావహులు ఆగస్టు 16న ఉదయం 10 గంటలకు తమ దరఖాస్తులను శిబిర కార్యాలయంలో అందజేయాలని కోరారు. అందిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి సమర్థులకు కమిటీలో అవకాశం కల్పిస్తామని తెలిపారు.

కావడి మోహన్‌కుమార్ మాట్లాడుతూ కమిటీలో నియమితులైన నాయకులు ప్రజలతో నిత్యం మమేకమై వారి హక్కుల కోసం పోరాడాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే నియామకాన్ని రద్దు చేసి ఇతరులకు అవకాశం కల్పిస్తామని హెచ్చరించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ కోయ, గోండు, లంబాడి, ఎరకల, నాయకపోడు, కొలం, పార్ధ్, చెంచు తదితర 33 ఆదివాసీ తెగలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి పెదబాబు, సర్పంచ్ కేస్లీ, లైలా, కిన్నెర వెంకన్న, బోడ సంతు, నాగరాజు, కోరెం కృష్ణ, బానోత్ బిచ్చ, అమృ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణే ధ్యేయం.. ఉచితంగా మట్టి గణపతుల పంపిణీ

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నగరంలోని అన్ని డివిజన్ల ప్రజలకు ఉచితంగా మట్టి గణపతి ప్రతిమలను అందజేస్తున్నట్లు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ అధికారులతో కలిసి మేయర్

## కనీస పెన్షన్ 15000- CPRMS 25 లక్షల కొరకు పోరాడుదాము





**హనుమకొండ జిల్లా సెప్టెంబర్ 10 న్యూస్**

ఈరోజు సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం శ్రీ కడార్ల ప్రకాష్ అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ చాలి చాలని పెన్షన్ తో రిటైర్డ్ ఉద్యోగులు ఆర్థిక భాదలతో అనారోగ్యంతో సతమతం అవుతున్నారు .కావున కనీస పెన్షన్ మినిమం 15000 ఇవ్వాలని కోరారు అలాగే కార్యదర్శి చిదరాల సత్యనారాయణ మెడికల్ బోర్డు పై రూపాయలు 8 లక్షల పరిమితి మాత్రమే భార్యాభర్తలు కలిపి వైద్య సౌకర్యం కొరకు కలదు కానీ సింగరేణి కార్మికులకు ఎనిమిది లక్షలు అధికారులకు 25 లక్షలు వ్యత్యాసం ఎందుకు మాకు కూడా 25 లక్షలు వర్తింపజేయాలని మాట్లాడినారు లేదా అపరిమితముగా గాని ఉండాలని కోరడమైనది అలాగే నలబాల దామోదర్ మాట్లాడుతూ పెన్షన్ పెరుగుదలకు అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని మనమందరము రిటైర్డ్ కార్మికులం ఏకమై సాధించేవరకు మన పోరాటం చేయవలసి ఉంటుందని పిలుపునిచ్చారు ఈ సమావేశానికి సత్యనారాయణ. రవీందర్ గుప్త హర్షవర్ధన్ రెడ్డి. కిష్టయ్య. రాజయ్య మొదలగు ఇతర కార్మికులు కలిపి 45 మంది అటెండ్ అయ్యారు

జై సింగరేణి

## తిరువూరు బి.ఎస్.పి పార్టీ పట్టణ అధ్యక్షుడిగా - షేక్ రసూల్ నియమకం

**మన మహతి న్యూస్ : తిరువూరు,సెప్టెంబర్.11**




ఎన్టీఆర్ జిల్లాతిరువూరు బి.ఎస్.పి పార్టీ పట్టణ అధ్యక్షులు గా షేక్ రసూలు నియామకం

విజయవాడ,హనుమాన్ పేట లో గల బి.ఎస్.పి పార్టీ కార్యాలయం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.గంగవరపు. దేవా,మరియు ఎన్టీఆర్ జిల్లా. బి.ఎస్.పి పార్టీ ప్రెసిడెంట్.

కె.వి.రత్నం వారి ఆధ్వర్యంలో సీనియర్ నాయకుల చే పట్టణ అధ్యక్షులుగా నియమిక ఆపాయింట్మెంట్ పత్రాన్ని అందించిన నాయకులుఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రసూల్ మాట్లాడుతూ.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి పార్టీ ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తాను అన్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవి అప్పగించినందుకు పార్టీ శ్రేణులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో పత్తిపాటి.మల్లయ్య, నియోజకవర్గం అధ్యక్షులు, మల్లాది.అశోక్ జిల్లా వైస్ ప్రెసిడెంట్,గడ్డియ్య,కృష్ణ, సీతయ్య,నాగరాజు,వెంకట్రావు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపల్లిలో సర్వసభ్య సమావేశం

**పలు అంశాల పై చర్చ**



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవిపల్లి**

మండలంలోని గ్రామపంచాయతీల అభివృద్ధి, సంక్షేమ పథకాలు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులపై గురువారం సర్వసభ్య సమావేశంలో చర్చించారు. లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో గ్రామాల సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి, ప్రత్యేక అధికారి బాబూరావు, ఏఎంసీ చైర్‌పర్సన్ లాల్‌సింగ్, పీఏసీఎస్ చైర్మన్ హనుమంతరావు, ఎంపీడీవో గోపిశెట్టి సుస్మిత, మండల అధికారులు, సర్పంచులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త కోచ్ కోసం సీఎస్కే వేట.. ధోని రెండు కండీషన్లు?

సుదీర్ఘకాలంగా చెన్నై సూపర్ కింగ్స్‌కు (జూఖ) ప్రధాన కోచ్‌గా సేవలు అందించిన స్టీఫెన్ ఫ్లెమింగ్ వైదొలిగి దాదాపు రెండు నెలలైంది. ఇంకా కొత్త కోచ్ ఎవరనేదానిపై సీఎస్కే ప్రకటన చేయలేదు. ఫలానా వ్యక్తి అంటూ పలువురి పేర్లు చర్చలోకి వస్తున్నాయి తప్పితే అధికారికంగా మాత్రం వెల్లడికాలేదు. వచ్చే వారంలోనే సీఎస్కే ఓ నిర్ణయానికి రానుందని ఐపీఎల్ వర్గాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలో ఎంఎస్ ధోని మేనేజ్‌మెంట్ ముందు రెండు కండీషన్లు పెట్టినట్లు సమాచారం.

ఒకటి: ప్రధాన కోచ్‌గా రాబోయే వ్యక్తి భారత్‌కు చెందిన వారే అయి ఉండాలి. అలాగే, సపోర్ట్ స్టాఫ్‌ని కూడా ఇక్కడి నుంచే తీసుకోవాలనేది ధోని (మీ ఐష్ట్రశీఅఱ) మొదటి షరతు. ఇప్పటివరకు ఉన్న స్టీఫెన్ ఫ్లెమింగ్ న్యూజిలాండ్ ప్లేయర్. మరోవైపు, అతడికి బదులు ప్రధాన కోచ్ ఛాన్స్ ఆసీస్ మాజీ క్రికెటర్ మైక్ హస్సీకి వస్తుందని చాలా మంది భావించారు. ఇప్పుడు ధోని షరతు అతడికి ఇబ్బందిగా మారినట్లే. హస్సీ గత కొన్నేళు గా సీఎస్కేకు బ్యాటింగ్ కోచ్‌గా ఉన్నాడు.

రెండోది: కొత్తగా వచ్చే ప్రధాన కోచ్ కేవలం సీఎస్కేతోనే (జష్ట్రవఅఖఱ ాబజూవతీ ఖఱఅస్త్రం) పనిచేయాలి. గతంలో ఫ్లెమింగ్ జోహెన్నెస్‌బర్గ్ సూపర్ కింగ్స్, టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్లకూ కోచింగ్ బాధ్యతలు నిర్వర్తించాడు. ఇక నుంచి నూతన హెడ్ కోచ్ కేవలం సీఎస్కేతోనే పనిచేయాలి. ఫ్రాంచైజీకి ఉన్న మిగతా లీగుల్లోని జట్లతో సంబంధం లేదు.

అర్ధరాత్రి సమయంలో మ్యాచులా? యూఎస్ ఓపెన్ షెడ్యూల్‌పై తీవ్ర విమర్శలు

ధోని (మీ ఐష్ట్రశీఅఱ) షరతుల నేపథ్యంలో.. దిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్ అయిన హేమంగ్ బదానీ పేరు తెరపైకి వచ్చింది. భారత్‌కు చెందిన బదానీకి కోచ్‌గా గొప్ప అనుభవం ఉంది. ప్రస్తుతం అతడు క్యాపిటల్స్ జట్లకు కోచ్‌గా ఉన్నాడు. ధోనితోనూ మంచి సంబంధాలు ఉన్నట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. మరి సీఎస్కే మేనేజ్‌మెంట్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.




# దులీప్ ట్రోఫీ విజేతగా ఈస్ట్ జోన్.. ఇషాన్, వైభవ్ సూర్యవంశీ డ్యాన్స్

చెన్నై: దులీప్ ట్రోఫీ 2026 (ఐబశ్రీవవజూ ుతీశీజూష్ట్రవ)ని ఈస్ట్ జోన్ సొంతం చేసుకుంది. చెపాక్ స్టేడియం వేదికగా సౌత్ జోన్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్ డ్రాగా ముగిసింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో ఈస్ట్ జోన్ విజేతగా అవతరించింది. 13 ఏళ్ల తర్వాత ఆ జట్టు ఈ టైటిల్‌ను నెగ్గడం విశేషం. తొలి ఇన్నింగ్స్‌లో ఈస్ట్ జోన్ 708 పరుగులు చేయగా, సౌత్ జోన్ 336 పరుగులకే ఆలౌట్ అయింది. ఈస్ట్ జోన్‌కు ఫాలో ఆన్ ఇవ్వకుండా రెండో ఇన్నింగ్స్ కొనసాగించింది. 212/5తో ఐదోరోజు, గురువారం ఆటను ఆరంభించిన ఇషాన్ కిషన్ టీమ్.. 388/7 పరుగులు చేసింది.




26 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో గురువారం బ్యాటింగ్ కొనసాగించిన కౌనైన్ ఖురేషి (116లి) శతకం సాధించాడు. మ్యాచ్‌లో ఫలితం అవకాశం లేకపోవడంతో డ్రాగా ముగిసినట్లు ప్రకటించారు. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో ఈస్ట్ జోన్ టైటిల్‌ను చేజిక్కించుకుంది. మ్యాచ్ ముగిసిన అనంతరం ఇషాన్ కిషన్, వైభవ్ సూర్యవంశీ (ఝఱఎష్ట్రుజ ాబతీఝఝఅంష్ట్రఱ) మైదానంలో డ్యాన్స్ చేస్తూ సంబరాలు చేసుకున్నారు. సౌత్ జోన్ కెప్టెన్ తిలక్ వర్మ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు.

# జూనియర్ హాకీ ఆసియాకప్: పాక్ చిత్తు.. సెమీస్‌లో భారత్




పాకిస్థాన్‌ను టీమ్ఇండియా చిత్తు చేసింది. అదేంటి ఇప్పుడేం మ్యాచ్ అంటారా? జూనియర్ మహిళల హాకీ ఆసియా కప్‌లో భారత జట్టు విజృంభించింది. క్వార్టర్ ఫైనల్స్‌లో 19-0 తేడాతో పాకిస్థాన్‌పై ఘన విజయం సాధించింది. చైనా వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో భారత ప్లేయర్ల ముందు పాక్ ఏమాత్రం నిలవలేకపోయింది. గ్రూప్ స్టేజ్‌లో జపాన్, మలేషియా, దక్షిణ కొరియాను ఓడించిన భారత్.. చైనాతో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. ఇప్పుడు క్వార్టర్స్‌లో పాక్‌పై గెలిచి సెమీస్‌కు దూసుకెళ్లింది. దక్షిణా కొరియా - మలేషియా పోరులో విజేతగా నిలిచే టీమ్‌తో భారత్ సెమీఫైనల్‌లో తలపడనుంది.

పోటీనే లేదు..

భారత యువ ప్లేయర్ పూజ ఏడో నిమిషంలోనే గోల్ కొట్టింది. ఆ తర్వాత సానికా మనె మరో రెండు గోల్స్ చేసింది. సగం సమయానికే భారత్ 10-0 లీడ్‌లోకి వెళ్లిపోయింది. మాలిక్ హ్యాట్రిక్‌తో రెండో అర్ధభాగంలోనూ టీమ్ఇండియాదే (ుఝఎ ×అుఱఝ) హవా. పాక్ నుంచి కనీస పోరాటం కూడా లేదు. ఆ జట్టు ఒక్కసారి కూడా గోల్ పోస్టు వైపు రాలేకపోయింది. ఇప్పటికే 2023, 2024 సీజన్లలో ఆసియా కప్‌ను గెలిచిన టీమ్ఇండియా.. హ్యాట్రిక్‌పై గురి పెట్టింది.

# యూఎస్ ఓపెన్‌లో బిలియనీర్ల ఫైట్ వైరల్






యూఎస్ ఓపెన్ 2026లో ఓ ఆసక్తికర పోరు జరిగింది. బిలియనీర్ల మధ్య చోటుచేసుకొన్న టెన్నిస్ సమరం ఒక్కసారిగా వార్తల్లోకెక్కింది. మహిళల క్వార్టర్స్ ఫైనల్‌లో జెస్సికా పెగులా - ఎమ్మా నవారో తలపడ్డారు. ఇందులో పెగులా విజయం సాధించి సెమీస్‌కు దూసుకెళ్లింది. అయితే, ఈ మ్యాచ్‌కు ఓ ప్రత్యేకత ఉంది. ప్రపంచంలోనే అత్యంత ధనిక టెన్నిస్ ప్లేయర్లు ఒకే మ్యాచ్‌లో తలపడటం ఇదే మొదటిసారి. అమెరికా ప్లేయర్లైన వీరిద్దరూ బిలియనీర్ల కుటుంబాలకు చెందిన వారు కావడం విశేషం. దాదాపు రెండు కుటుంబాల సంయుక్త ఆస్తి విలువ 15 బిలియన్ డాలర్లకుపైగా ఉండొచ్చని అంచనా. ఇది టెన్నిస్ దిగ్గజాలు రోజర్ ఫెదరర్, జకోవిచ్, నాదల్ ఆస్తుల మొత్తాన్ని కలిపినా పెగులా - ఎమ్మా సంపదే ఎక్కువని క్రీడా వర్గాలు పేర్కొన్నాయి.

**పెగులా కుటుంబం ఇలా..**

అమెరికా బిలియనీర్ టెర్రీ పెగులా కుమార్తె జెస్సికా పెగులా 2009లో టెన్నిస్‌లోకి అడుగుపెట్టింది. ఫుట్‌బాల్ జట్టు అయిన ఎన్ఎఫ్ఎల్ బఫెలో బిల్స్, ఐస్ హాకీ టీమ్ ఎన్‌హెచ్ఎల్ బఫెలో సాబ్రెస్ జట్లకు యజమాని టెర్రీ పెగులా. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం టెర్రీ పెగులా కుటుంబ ఆస్తి 11.8 బిలియన్ డాలర్లు ఉండొచ్చు. స్పోర్ట్స్‌లోనే కాకుండా.. ఎనర్జీ సెక్టార్‌లోనూ పెద్ద ఎత్తున పెట్టుబడులు ఉన్నాయి. జెస్సికా మాత్రం టెన్నిస్‌పై ప్రేమతో ఇటువైపు మళ్లింది. ప్రస్తుతం టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో మూడో స్థానంలో ఉంది.

**నవారో ఫ్యామిలీ..**

షెర్మన్ ఫైనాన్షియల్ గ్రూప్ వ్యవస్థాపకుడు బెన్ నవారో కుమార్తె ఎమ్మా నవారో. వీరి ఆస్తి 3.2 బిలియన్ డాలర్ల వరకూ ఉండొచ్చు. ఆర్థికపరమైన కార్యకలాపాలతోపాటు టెన్నిస్‌లోనూ ఈ కుటుంబం పెట్టుబడులు పెట్టింది. సిన్సినాటి ఓపెన్, ఛార్లెస్టన్ ఓపెన్ వంటి టెన్నిస్ టోర్నీల్లో భాగస్వామిగా ఉంది. ఇప్పటి వరకూ యూఎస్ ఓపెన్‌లో ఒక్కసారి మాత్రమే సెమీస్‌కు చేరుకుంది. ప్రస్తుతం ఆమె 27వ ర్యాంకులో కొనసాగుతోంది.

**పెగులానే విజేత..**


బిలియనీర్లు తలపడిన ఈ పోటీలో జెస్సికా పెగులానే విజయం వరించింది. తొలి సెట్‌ను ఎమ్మా గెలిచినా.. ఆ తర్వాత రెండు సెట్లను పెగులా సొంతం చేసుకుంది. దీంతో పెగులా 3-6, 6-4, 6-3 తేడాతో ఎమ్మాను ఓడించి సెమీస్‌కు దూసుకెళ్లింది. సెమీఫైనల్‌లో సబలెంకాను పెగులా ఢీకొట్టనుంది. మరో సెమీస్‌లో కోకో గాఫ్ - రెబకినా తలపడతారు. ఈ రెండు మ్యాచులూ శుక్రవారం ఉదయం మొదలవుతాయి. ప్రస్తుతం మహిళల టెన్నిస్ ర్యాంకింగ్‌లో సబలెంకాను వెనక్కి నెట్టి రెబకినా అగ్రస్థానం దక్కించుకుంది.

# పెరిగిన ఎన్ఎండీసీ ఇనుప ఖనిజం ధర



**హైదరాబాద్:** ప్రభుత్వ రంగ గనుల సంస్థ ఎన్ఎండీసీ, అత్యధిక నాణ్యత కలిగిన ఇనుప ఖనిజం ధరలను సవరించింది. 65.5% ఐరన్ నాణ్యత ఉండే లంప్ ఓర్ ధరను టన్నుకు రూ.150 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. దీంతో టన్ను లంప్ ఓర్ ధర రూ.5,400కి చేరింది. ఫైన్స్ రకం ధరల్లో మార్పు చేయకుండా రూ.4,500గా ఉంచింది.

## ధరల్లో మార్పు



లంప్ ఓర్ (65.5% ఐరన్)
టన్నుకు
రూ.5,400
రూ.150 పెంపు



ఫైన్స్ (61-63% ఐరన్)
టన్నుకు
రూ.4,500
ధరల్లో మార్పు లేదు

## ఎస్ఈఐఎల్‌తో ఒప్పందం

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో నిర్మిస్తున్న నిల్వ, బ్లెండింగ్ యార్డ్ నుంచి ఇనుప ఖనిజం తీసుకునేందుకు ఎన్ఎండీసీతో స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఈఐఎల్) అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. విజయనగరంలోని తన ఉక్కు కర్మాగారం కోసం 61-63% నాణ్యత ఉన్న ఫైన్స్‌ను క్రమం తప్పకుండా పొందేందుకు ఈ ఒప్పందం తోడ్పడుతుందని స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు ఎస్ఈఐఎల్ తెల్పింది.




## ఈ ఒప్పందం వల్ల కలిగే ప్రయోజనాలు

విశాఖలోని నిల్వ కేంద్రం నుంచి నేరుగా ఖనిజాన్ని సేకరించడం.
రవాణా వ్యయం గణనీయంగా తగ్గుతుంది.
తమకు 61-63% నాణ్యత ఉన్న ఫైన్స్ సరఫరా నిరంతరంగా లభిస్తుంది.
సమీప భవిష్యత్తులో చేపడుతున్న ఉత్పత్తి విస్తరణకు ఈ ఖనిజ సరఫరా తోడ్పడుతుంది.

## మార్కెట్‌లోకి కొత్త
# జావా 42 ఆల్‌స్టార్స్

**క్లాసిక్ లెజెండ్స్ నుంచి ప్రీమియం బైక్.. ఈనెల 14 నుంచి డెలివరీలు**



JAWA 42 ALLSTARS

ధర
రూ.1,79,942
(ఎక్స్-షోరూమ్)

జావా-యెజ్డీ షోరూమ్‌లలో బుకింగ్‌లు ప్రారంభం

ఈనెల 14 నుంచి డెలివరీలు

ముంబయి: మహీంద్రా గ్రూప్‌కు చెందిన ప్రీమియం బైక్ బ్రాండ్ క్లాసిక్ లెజెండ్స్, తమ ఐకానిక్ శ్రేణిలో సరికొత్త జావా 42 ఆల్‌స్టార్స్ బైక్‌ను దేశీయ

**శక్తివంతమైన ఇంజిన్:** ఈ బైక్ 294.72 సీసీ సింగిల్ సిలిండర్, లిక్విడ్ కూల్డ్ ఇూఎజ

రెండు చక్రాలకు డిస్క్‌బ్రేకులు, డ్యూయల్ ఛానల్ ఏబీఎస్‌ను ప్రామాణికంగా అందిస్తున్నారు. దాంతో పాటు, క్లాసిక్ లుక్స్‌తో

## పాత ఐఫోన్‌ల ధరలు పెరిగాయ్.. ఆ వేరియంట్‌పై ఏకంగా రూ.65వేల పెంపు



స్మార్ట్‌ఫోన్ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూసిన యాపిల్ కొత్త ఫోన్లు వచ్చేశాయి. ఐఫోన్ 18 శ్రేణితో పాటు తొలి ఫోల్డబుల్ ఫోన్ 'ఐఫోన్ డ్యూయో'ను కంపెనీ విడుదల చేసింది. అయితే, అందరూ ఊహించినట్లుగానే వీటి రాకతో పాత ఐఫోన్‌ల ధరలనూ యాపిల్ పెంచేసింది. దీంతో భారత్‌లో ఐఫోన్ 17 ధర 20శాతం మేర పెరిగింది. ఇక, యాపిల్ ఎయిర్ ధర ఏకంగా రూ.65వేలు పెరగడం గమనార్హం.

సాధారణంగా యాపిల్ కొత్త ఉత్పత్తులు విడుదల చేసిన తర్వాత పాత ఐఫోన్ల ధరలను తగ్గిస్తుంది. గతంలో ఇదే విధానాన్ని అనుసరించింది. కానీ, ఈసారి మాత్రం అందుకు భిన్నంగా పాత ఐఫోన్ల ధరలను పెంచడం చర్చనీయాంశమైంది. మెమొరీ చిప్‌లు, ర్యామ్‌ల కొరత, ఏఐ డిమాండ్ వంటి కారణాలతో యాపిల్ వ్యయాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో ఏడాది ఆరంభంలో మ్యాక్‌బుక్‌లు, ఐప్యాడ్‌ల ధరలను కంపెనీ పెంచేసింది. ఇప్పుడు ఐఫోన్ల పెంపునకు కూడా అదే కారణమని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. పెంచిన ధరలు ఇలా ఉన్నాయి. (×జూస్త్రశీఅవ జూతీఅషెవం అఅ ×అఎఖు)

ఐఫోన్ 17
256 జీబీ స్టోరేజీ వేరియంట్ ధర గతంలో రూ.82,900 ఉండగా.. ఇప్పుడు దాన్ని రూ.99,900కు పెంచింది. అంటే రూ.17వేలు పెరిగింది.
512 జీబీ వేరియంట్ ధర రూ.1,02,900 నుంచి రూ.1,24,900కు చేరింది.

ఐఫోన్ 18 ఫోన్లు వచ్చేశాయ్
ఐఫోన్ ఎయిర్
256 జీబీ వేరియంట్ ధర ఇప్పటివరకు రూ.1,19,900 ఉండగా.. దాన్ని రూ.1,49,900కు పెంచింది.
512 జీబీ వేరియంట్ ధర రూ.1,39,900 నుంచి 1,74,900కు చేరింది.
ఇక, 1టీబీ వేరియంట్ ధర అయితే ఏకంగా రూ.65వేలు పెరిగింది. గతంలో ఈ మోడల్ ధర రూ.1,59,900 ఉండగా.. ఇప్పుడు రూ.2,24,900గా కంపెనీ నిర్ణయించింది.

ఐఫోన్ 17ఈ
256జీబీ వేరియంట్ ధర రూ.64,900 నుంచి రూ.79,900కు పెరిగింది.
512జీబీ వేరియంట్ ధర రూ.84,900 నుంచి రూ.1,04,900కు చేరింది.

ఐఫోన్ 16
128జీబీ మోడల్ ధర గతంలో రూ.69,900 ఉండగా.. ఇప్పుడు దాన్ని రూ.89,900గా నిర్ణయించింది. అంటే రూ.20వేలు పెరిగిందన్నమాట.

యాపిల్ కొత్తగా విడుదల చేసిన ఐఫోన్ 18 శ్రేణి ధర రూ.1,64,900 నుంచి మొదలైన సంగతి తెలిసిందే. ఇక, మడతబెట్టే ఐఫోన్ డ్యూయో ప్రారంభ ధర రూ.2,99,900గా ఉంది. సెప్టెంబరు 12 నుంచి ఈ కొత్త ఐఫోన్ల కోసం ప్రీ-ఆర్డర్ చేసుకోవచ్చు. సెప్టెంబరు 18 నుంచి విక్రయాలు ప్రారంభం కానున్నాయి.














## నాగచైతన్య 'వృషకర్మ' రిలీజ్ డేట్ ఫిక్స్

నాగచైతన్య కథానాయకుడిగా కార్తీక్ దండు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'వృషకర్మ'. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయిక. స్పర్శ్ శ్రీవాస్తవ, జయరామ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాను డిసెంబర్ 4న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం గురువారం ప్రకటించింది. పురాణాంశాలతో మిళితమైన ఈ మిస్టిక్ హారర్ థ్రిల్లర్‌లో చైతన్య నిధి అన్వేషకుడిగా కనిపించనున్నారు. ఈ సినిమాకి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు.

## నా జీవితంలోకి వచ్చిన ఒకరికి ఆస్కార్ ఇవ్వొచ్చు - జయం రవి భార్య ఆర్తి

నటుడు జయం రవి భార్య ఆర్తి పెట్టిన ఇన్‌స్టా స్టోరీ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఎప్పుడూ ఇన్‌స్టాలో యాక్టివ్‌గా ఉండే ఆర్తి తాజాగా ఓ నోట్ పంచుకున్నారు. "సూర్య, అజిత్, విక్రమ్, కమల్ హాసన్.. వీళ్లందరి కంటే నా జీవితంలోకి వచ్చి ఒకరు నటించిన నటనకి ఆస్కార్ అవార్డు కూడా ఇచ్చేయొచ్చు" అని రాశారు. తన భార్య ఆర్తి నుంచి విడిపోతున్నట్లు రవి మోహన్ 2024లో ప్రకటించారు. అప్పటి నుంచి ఇరువురి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. గతంలో మహిళలే కరెక్ట్ అని చాలా మంది అనుకుంటారని, కానీ అసలైన బాధితులు పురుషులేనని జయం రవి చేసిన కామెంట్స్‌పై ఆర్తి స్పందించారు. 'ఒకవేళ విడాకులు రాక ముందే నేను వేరే వ్యక్తితో కలిసి ఉంటే..?.అదొక అసహ్యమైన ప్రవర్తన' అని ఆమె తెలిపారు.మరోవైపు నేడు జయం రవి పుట్టిన రోజు సందర్భంగా 'వడ్డీ కాసులవాడ' మూవీ టీమ్ శుభాకాంక్షలు తెలిపింది. మనోజ్ ప్రధానపాత్రలో నటిస్తోన్న ఈ సినిమాలో రవి వెంకటేశ్వరస్వామిగా కనిపించనున్నారు. మధ్యతరగతి కుటుంబం నేపథ్యంలో, నేటి సమాజంలో సర్వసాధారణమైపోయిన ఈఎంఐలు, వాయిదాల పద్ధతులు, అప్పుల చుట్టూ తిరిగే ఓ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది.



## ఆ ఒక్కటీ తప్ప దాదాపు నా జీవితంలో జరిగినవే!

"నేనొక బాధ్యతాయుతమైన వ్యక్తిని, నటుణ్ని. అందుకు తగ్గట్టే ఉంటాయి నేను చేసే సినిమాలు! మంచి ఉద్దేశంతో మనం పని చేస్తున్నప్పుడు వేరొకరి అభిప్రాయాల గురించి పట్టించుకోవల్సిన అవసరం లేదని నేను నమ్ముతా" అన్నారు యువ కథానాయకుడు ఆనంద్ దేవరకొండ. ఆయన కథానాయకుడిగా రూపొందిన సినిమా 'ఎపిక్ - ఫస్ట్ సెమిస్టర్'. ఆదిత్య హాసన్ దర్శకత్వం వహించారు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రం ఈ నెల 11న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా ఆనంద్ దేవరకొండ బుధవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు.

"మన నిజ జీవితాల్లో జరిగే సంఘటనల్ని... మనమే అద్దంలో చూసుకుంటే ఎలా ఉంటుందో అలాగే ఉంటుందీ చిత్రం. ప్రేమ, కుటుంబం, భయాలు, బాధ్యతలు... ఇలా మనందరి జీవితాల్లో ఏమేం ఉంటాయో అవన్నీ ఇందులో ఉంటాయి. అందుకే హీరో, విలన్ కథలతో రూపొందే సగటు సినిమాల్లా కాకుండా, ఒక అందమైన ప్రయాణంలా ఉంటుందీ చిత్రం. చదువుల కోసం విదేశాలకు వెళ్లినవాళ్లకే కాకుండా, కుటుంబానికి దూరంగా ఉండేవాళ్లూ ఈ కథలో తమని తాము చూసుకుంటారు. సహజీవనం నేపథ్యం ఇందులో ఉన్నా, కుటుంబ ప్రేక్షకులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా దర్శకుడు ఆదిత్య హాసన్ ఎంతో బాధ్యతాయుతంగా ఈ సినిమాని తీర్చిదిద్దాడు".



"ఈ కథ వింటున్నప్పుడు 'ఇదేంటి, నా కథలాగే ఉంది' అనిపించింది. నేను అమెరికాలో చదువుకున్నా, ఈ కథ లండన్‌లో జరుగుతుంది. ఇందులో కథానాయకుడు ఒక అమ్మాయితో సహజీవనం చేస్తాడు. నా జీవితంలో అలా జరగలేదు. ఆ ఒక్కటి తప్ప దాదాపు నా జీవితంలో జరిగిందే తెరపై కనిపిస్తుంది. నా ఒక్కడికే కాదు, జీవితాల్లో స్థిరపడాలని, ఆర్థిక సమస్యల నుంచి బయట పడాలని కుటుంబాలకు దూరంగా విదేశాల్లో గడిపేవాళ్లు చాలామందే. వాళ్లందరి కథలాగే ఉంటుందీ చిత్రం".

"సమాజంలో ఒక చర్చని లేవనెత్తే సినిమా ఇది. ఎంతగా చర్చ జరిగితే మా సినిమాకి అంత మంచిది. ట్రైలర్ విడుదలైన వెంటనే ఈ సినిమాపై చర్చ మొదలైంది. అది మంచిదే. ఒక రకంగా ట్రైలర్‌తో మేం ప్రేక్షకుల్ని ముందుగానే సిద్ధం చేశాం".

"తదుపరి 'తక్షకుడు' అనే సినిమా రాబోతోంది. మిస్టికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఆ సినిమాలో నేనొక అంధుడిగా కనిపిస్తా. దాంతోపాటు ఇండో కొరియన్ నేపథ్యంలో సాగే మరొక సినిమా చేశా".

"మా ఇంట్లో సినిమాల గురించి మాట్లాడుకునేది చాలా తక్కువ. మా కెరీర్‌ల గురించి కూడా ఎప్పుడూ ప్రస్తావన రాదు. అయితే మా అన్న విజయ్, వదిన రష్మిక ప్రతి విషయంలోనూ నాకు అండగా నిలుస్తుంటారు. నాకూ, సందీప్‌రెడ్డి వంగాకీ నిన్న జరిగిన వేడుకలో చేతి గడియారాలు బహుమానంగా ఇచ్చారు. వదిన కాలిగాయంతో ఇంట్లో ఉన్నప్పుడు పజిల్స్ ఆడుతూ గడిపేవారు. తను పజిల్స్ పూర్తి చేస్తుంటే నేనేమో చెడగొట్టేవాణ్ని. వేసవిలో ఈ సినిమా విడుదల గురించి కొంచెం ఒత్తిడికి గురయ్యాం. అప్పుడు వదిన వచ్చి... 'బాగానే ఉన్నావా? ఎక్కువ ఆలోచిస్తున్నావా? ఏమైనా మాట్లాడాలా?' అని అడిగారు".

## కుమారుడి ఫొటోను రివీల్ చేసిన వరుణ్‌తేజ్-లావణ్య దంపతులు

నటుడు వరుణ్ తేజ్ -లావణ్య త్రిపాఠి దంపతులు తొలిసారిగా తమ కుమారుడి ఫొటోను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. గత ఏడాది సెప్టెంబర్ 10న వరుణ్-లావణ్య దంపతులకు కుమారుడు పుట్టిన విషయం తెలిసిందే. తమ కుమారుడికి 'వాయువ్ తేజ్' అని పేరు పెట్టినట్లు గతంలో వెల్లడించారు. వాయువ్ మొదటి బర్త్‌డే సందర్భంగా తొలిసారిగా చిన్నారి ఫొటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 2017లో 'మిస్టర్' సినిమా కోసం వరుణ్ - లావణ్య తొలిసారి కలిసి నటించారు. అప్పుడే ఇద్దరూ మంచి స్నేహితులయ్యారు. అనంతరం ప్రేమలో పడిన వీరు 2023 నవంబర్ 1న ఇటలీలోని టస్కానీ వేదికగా వివాహబంధంతో ఒక్కటయ్యారు.



Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17 18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com